# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శుక్రవారం-22- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 87 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు




- తెలంగాణలో యూరియా కొరతకు కేంద్రమే పూర్తి కారణం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ కుట్ర అని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని మండిపాటు
- తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు యూరియా సంక్షోభాన్ని సృష్టిస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో



## గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి

### కేంద్రం నుంచి మరింత సహకారం అవసరం
### మంత్రి సీతక్క విజ్ఞప్తి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీనుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని అన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా కేంద్రం కేటాయించిన రూ.368.7 కోట్లలో ఇప్పటివరకు రూ.129.64 కోట్లు (35%) వినియోగించామని, మిగిలిన నిధులను నవంబర్ లోపు పూర్తిగా ఖర్చు చేస్తామని తెలిపారు. దక్కన్ పీఠభూమి నేలల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఈ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి మంత్రుల "చింతన్ శివిర్" జరుగనుందని, అందులో తెలంగాణ అవసరాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను ఆ వేదికపై ప్రదర్శించాలని సూచించారు. అలాగే గ్రామీణ మహిళల ఆర్థిక బలోపేతం కోసం కేంద్రం నుంచి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందనకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీశైలంలో కుట్రలు జరుగుతున్నాయి

- ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

2లో



## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రూ. 5.87 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బస్తీ దవాఖాన, కమ్యూనిటీ హాల్స్, రోడ్ల నిర్మాణం ప్రారంభం
- దేవాలయం, దర్గాలో అభివృద్ధి పనులు ప్రారంభం
- విద్యార్థులకు మంత్రులు స్వయంగా మధ్యాహ్న భోజనం వడ్డింపు
- కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ పథకాలు అమలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ.5 కోట్ల 87 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో

## కాళేశ్వరం నివేదికపై హై కోర్టులో వాడివేడిగా వాదనలు



- కాళేశ్వరం కమిషన్ నివేదికపై హైకోర్టులో విచారణ
- కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లు... చీఫ్ జస్టిస్ బెంచ్‌లో వాదనలు
- కమిషన్ నివేదిక రద్దు చేయాలన్న డిమాండ్
- నివేదిక కాపీలు అందజేయకపోవడం పిటిషనర్ల అభ్యంతరం
- సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని వాదన

2లో

## స్కాంగ్రెస్ మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం

- మూసీ పొరుదలపై సీఎం వ్యాఖ్యలకు కేటీఆర్ స్పందన
- కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లు హైదరాబాద్‌కి తీసుకువచ్చిన కేసీఆర్ ప్రభుత్వం
- ఎస్టీపీలు, సుందరీకరణ, శిల్పారామం.. మూసీ అభివృద్ధి పనుల జాబితా
- రూ.16,000 కోట్ల మాస్టర్ ప్లాన్‌ను 1.5 లక్షల కోట్లకు పెంచిన స్కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గోదావరి జలాలతో మూసీ నదిని 365 రోజులు పారిస్తామని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కి దగ్గర్లోని కొండపోచమ్మ సాగర్‌కి తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని కేటీఆర్ గుర్తు చేశారు.

మిగతా 2లో



## మాదాపూర్‌లో రూ.400 కోట్ల విలువైన అక్రమ నిర్మాణాలు నేలమట్టం

- కబ్జాకు గురైన పార్కులు, అక్రమణదారుల చెర నుంచి రోడ్డును కాపాడిన హైడ్రా
- అక్రమంగా వెలిసిన పలు నిర్మాణాల కూల్చివేత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు రోడ్లను ఆక్రమించి చేపట్టిన పలు నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన

మిగతా 2లో

## ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడొద్దన్నందుకే..!

### తండ్రి గొంతులో కత్తితో పొడిచి చంపిన కొడుకు!

వనపర్తి, (తెలంగాణ ముచ్చట్లు) :



తెలంగాణలోని వనపర్తిజిల్లాలోని ఘన్‌పూర్ మండలం కోతులకుంట తండాకు చెందిన కేతావత్ హనుమంతు (37)కు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్ద కుమారుడు రవీందర్ (19), చిన్న కుమారుడు సంతోష్ ఉన్నారు. అయితే కొంతకాలం క్రితం వీరు జీవనోపాధి కోసం గచ్చిబౌలిలోని ఎన్టీఆర్‌నగర్‌కు వలస వచ్చి జీవిస్తున్నారు. హనుమంతు మేస్త్రీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

మిగతా 3లో

## నీళ్లతో నిండిన కూకట్‌పల్లి నల్లచెరువు

- అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్
- అహ్లాదకరవాతావరణంలో సేదదీరుతున్న స్థానికులు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కూకట్‌పల్లి నల్ల చెరువు వర్షపు నీటితో నిండిరది. మంచి నీటితో ఆహ్లాదకరంగా మారింది. ఒకప్పుడు ఎలా ఉండేది. నేడు ఎలా అభివృద్ధి చెందింది అనేది చూడాలనుకుంటే కూకట్‌పల్లి నల్లచెరువును సందర్శించాల్సిందే. నిర్మాణ వ్యర్థాలతో నిండి.. మురికి కూపంగా మారి.. ఆఖరుకు చెరువు ఆనవాళ్లనే కోల్పోయిన దశ నుంచి.. నేడు సరికొత్త జలాశయంగా మారింది. కబ్జాల చెర నుంచి బయటపడిరది. మురుగును వదిలించుకుంది. పేరుకుపోయిన చెత్తను తొలగించుకుంది. కేవలం నాలుగు నెలల్లో చెరువు రూపురేఖలు మారిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండలా కనిపిస్తోంది.

మిగతా 3లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

అందులో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయంతో బల్దియా పరిధి 32 వ డివిజన్ బిఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎస్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్, 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గాలో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.



అనంతరం బిరన్నకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంత్రి, మేయర్, కలెక్టర్, కమిషనర్ మధ్యాహ్నం భోజనం వడ్డించారు. కరిమాబాద్ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ,మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి అందచేశారు.అనంతరం కరీమాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో, రంగషాయిపేట కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సమస్యల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వివరించారు. సంక్షేమ వసతి గృహాల్లో 40శాతం మిస్ చార్జీలతోపాటు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర వారి ద్వారా జిల్లాలోని 123 ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు, అందులో భాగంగా ఈరోజు కరీమాబాద్ లోని బీరన్నకుంటతో పాటు 55 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడం జరిగిందన్నారు. దశలవారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తామన్నారు. వరంగల్ మహా నగరాన్ని హైదరాబాద్ మాదిరిగా సమగ్ర అభివృద్ధి చేయుటకు గాను మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఏర్పాటుకు ముందుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ నగరాన్ని ముంపు నుండి నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు యూరియా కేటాయింపుల విషయంలో కేంద్రం తీవ్ర వివక్ష చూపుతోందని తుమ్మల విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై గత కొన్ని నెలలుగా కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సమస్య తీవ్రతను వివరించేందుకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరితే, ప్రధానమంత్రి మోదీ అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని, తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాష్ట్ర బీజేపీ నేతలపైనా తుమ్మల తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ''బాధ్యతగల పదవిలో ఉన్న రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు. ఇలాంటి మూర?పు మాటల వల్ల బీజేపీ ఎప్పటికీ బలపడదు'' అని హితవు పలికారు. రైతులను అడ్డుపెట్టుకుని కొందరు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, చచ్చిన పార్టీకి ప్రాణం పోయాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.

ఈ నెలాఖరులోగా రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను వెంటనే విడుదల చేయాలని తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా సమస్యను కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి వారి పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# శ్రీశైలంలో కుట్రలు జరుగుతున్నాయి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు.శ్రీశైలం పుణ్య క్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని రాజాసింగ్ సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలాకాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను, క్రైస్తవులను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు రాజాసింగ్.



శ్రీశైలం పవిత్ర ప్రాంతంలోని దాదాపు అన్ని దుకాణాలను ముస్లింలు, క్రైస్తవులు ఆక్రమించారని రాజాసింగ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ విషయం తెలుసా.. లేదా? వారికి తెలిస్తే, మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మన పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి అలాంటి వ్యక్తులు శ్రీశైలం పవిత్ర స్థలాన్ని పాములా ఎందుకు ఆక్రమించారు? వారిని అక్కడి నుంచి ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు పేరుతో తప్పు చేశాయని విమర్శించారు. ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ పరిష్కరించాలని అభ్యర్థిస్తున్నానని పేర్కొన్నారు. దయచేసి ఇక్కడ కూడా అదే తప్పు చేయొద్దని సూచించారు. శ్రీశైలం పవిత్ర స్థలాన్ని ఆక్రమించిన వారందరినీ, ఇతర మతాల వారిని వెంటనే సున్నిపెంట ప్రాంతానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

# స్కాంగ్రెస్ మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం

(మొదటి పేజీ తరువాయి)

కొండపోచమ్మ సాగర్ నుండి గండిపేట చెరువుకి గోదావరి నీళ్లను తేవడానికి 2022లోనే రూ. 1,100కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. మూసీ నదికి చేరే 2000 ఎంఎల్‌డీ మురికి నీటిని శుద్ధి చెయ్యడం కోసం మొత్తం 36 ఎస్టీపీల నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మూసీలో ఐదు కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ చేసింది, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భాగాయత్‌లో శిల్పారామం ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మొత్తం రంగమంతా కేసీఆర్ ప్రభుత్వం సిద్ధం చేసి, రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే స్కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ని రూ. 1,50,000 కోట్లకు పెంచి తెరలేపిన మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం. ఢల్లీకి మూటలు పంపుతూ పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రయం, దానికి నగర అభివృద్ధి అనే అందమైన ముసుగు అన్నీ ప్రజలు గమనిస్తున్నారు. ఒక వైపు



నోరు తెరిస్తే కాళేశ్వరం కూలిపోయింది అని పచ్చి అబద్దాలు చెబుతూ మరోవైపు అదే కాళేశ్వరంలో అంతర్భాగం అయిన కొండపోచమ్మ సాగర్ నుండి గోదావరి నీటిని తీసుకుంటాం అని చెప్పడం కూడా విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# మాదాపూర్‌లో రూ.400 కోట్ల విలువైన అక్రమ నిర్మాణాలు నేలమట్టం



ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా 2 ఆక్రమణకు (దాదాపు 8,500 గజాలు) గురయ్యాయి. అలాగే 5,000 గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఈ విధంగా మొత్తం 16000 గజాల స్థలాన్ని అక్రమణదారుల నుంచి హైడ్రా కాపాడిరది. ఈ ఆస్తుల విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుంది. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది.

ఈ లేఔట్ ప్రకారం జీహెచ్ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా నిర్వహించే ప్రజావాణిలో కంప్లైంట్ చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్లుగా సూచిస్తూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు హైడ్రా అధికారులు వెల్లడిరచారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల సర్కారు స్థలాన్ని ఆక్రమించి అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రాకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండిరటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయాన్ని పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దెను వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ ఓనర్లకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ భూమి అయితే సర్కారుకు చెందుతుందని మధ్యలో జైహింద్ రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. హైదరాబాద్ నగరంలో నీటి వనరులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకోసం పనిచేస్తున్న హైడ్రా ఇప్పటికే పలు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపింది. అక్రమార్కుల చెర నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడిరది.

# కాళేశ్వరం నివేదికపై హై కోర్టులో వాడివేడిగా వాదనలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కాళేశ్వరం కమిషన్‌ను నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో సుందరం వెల్లడిరచారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని అప్రదిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయవాది సుందరం తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడిరచారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తూ వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయవాది సుందరం స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని సుందరం చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని సుందరం తెలిపారు.



` నోటీసులు సరిగా ఇవ్వలేదు..కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీష్‌రావుకు అందించలేదని న్యాయవాది సుందరం వెల్లడిరచారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. న్యాయస్థానానికి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయపడిరది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా..? పిటిషనర్లకు 8బీ కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హైకోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి అడ్వకేట్ జనరల్ తెతెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బీ నోటీస్ కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి పట్టుబట్టారు.





# నీళ్లతో నిండిన కూకట్‌పల్లి నల్లచెరువు

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ నివాసం ఉన్న వాళ్లే అచ్చెరవొందేలా కూకట్‌పల్లి నల్ల చెరువు తయారయ్యింది. బోటు షికారుకు చిరునామా అయ్యింది. ఎన్ని ప్రయాశలో.. ఎన్ని ఎదురు దెబ్బలో.. మరెన్ని విమర్శలో.. వీటన్నిటినీ తట్టుకుని పని చేసిన హైడ్రా కష్టానికి ఫలితమైంది. హైడ్రా పని తనానికి నిదర్శనంగా నిలిచింది. చెరువు అభివృద్ధిపట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గొలుసుకట్టు చెరువులతో వరదను నివారించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్న హైడ్రా సిబ్బందిలో ఆత్మవిశ్వాశాన్ని నింపింది. గురువారం నల్ల చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

**చెరువు విస్తీర్ణం దాదాపు రెట్టింపయ్యింది...**

కూకట్‌పల్లి నల్ల చెరువు ఆక్రమణలతో కుంచించుకుపోయి 16 ఎకరాలుగా మిగిలిపోయింది. రెవెన్యూ, గ్రామ రికార్డులు, చెరువుకు సంబంధించిన సమాచారంతో ఆక్రమణలను తొలగించే పనిని హైడ్రా చేపట్టింది. చెరువలోకి జరిగి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన 16 వ్యాపార షెడ్డులను హైడ్రా తొలగించింది. చెరువులో పోసిన నిర్మాణ వ్యర్థాలతో పాటు దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించడమే కాకుండా.. 4 మీటర్ల లోతు మట్టిని కూడా తొలగించింది. అప్పుడు కాని దుర్గంధం దూరమవ్వలేదు. ఇప్పుడు చెరువు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయ్యింది. కేవలం 4 నెలల్లో 28 ఎకరాల మేర చెరువు తయారయ్యిందని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు తెలిపారు. ఇంతలో వర్షాకాలం.. ఒకటి రెండు వర్షాలకే చెరువు నిండిరది. ఈ చెరువు నిర్మాణంలో అన్ని శాఖల సహకారం ఉంది. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు.. ఇలా అన్ని పార్టీలకు చెందిన వారు కూడా సహకరించారు.

**నివాసాలను వరద ముంచెత్తకుండా..**

కూకట్‌పల్లి నల్ల చెరువు చుట్టూ నివాస ప్రాంతాలున్నాయి. వర్షం పడితే .. చెరువులోకి వెళ్లడానికి దారి లేక వరదంతా నివాస ప్రాంతాలను ముంచెత్తేది. ఇప్పుడు నల్ల చెరువులోకి 7 ఇన్‌లెట్ల ద్వారా చేరుతోంది. చెరువు నిండితే సులభంగా వెళ్లేందుకు గతంలో ఉన్న ఔట్‌లెట్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా మరొకటి నిర్మిస్తున్నామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు చెప్పారు. మురుగు నీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. చెరువులో జీవ వైవిధ్యం ఉండేలా ఐల్యాండ్స్ నిర్మించాం. కనుమరుగౌతుంది అనుకుంటే.. బోటు షికారు జోరుగా సాగుతోంది. భూగర్భ జలాలు పెరిగాయి. బోర్లు జీవం పోసుకున్నాయి. చెరువు చుట్టూ దాదాపు కిలోమీటరున్నర పాత్ వే అందుబాటులోకి వచ్చింది. దాదాపు 600ల మంది వరకూ వచ్చి వాకింగ్ చేస్తున్నారు. ఆదివారం అయితే ఇది పెద్ద పిక్నిక్ స్పాట్‌లా మారింది. ఆరోగ్య పరంగా మంచి సౌకర్యాలు కల్పిస్తున్నాం. చిన్నపాటి వేడుకలకు కూడా ఇక్కడ కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటు చేస్తున్నాం. మల్టీ పర్పస్‌గా దీనిని తయారు చేస్తున్నామని కమిషనర్ చెప్పారు.

**గ్రీన్ అండ్ సేఫ్ సిటీగా మార్చుతాం: శ్రీ ఏవీ రంగనాథ్, హైడ్రా కమిషనర్**

కూకట్‌పల్లి నల్ల చెరవును అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిసరాల్లో నివాసం ఉన్న ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంటే హైడ్రాకు ఆపాదించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన 16 షెడ్డులను సెప్టెంబరు 22న తొలగించినప్పుడు కొంత కష్టం.. నిష్ఠూరం అనుభవించాల్సి వచ్చింది. ఎన్నో సమావేశాలు.. మరెన్నో సమాలోచనలు.. అలా హైడ్రా పని చేసుకుంటూ పోయింది. ఇప్పుడు ఫలితాలు మొదలయ్యాయి. మొదటి విడతగా చేపట్టిన ఆరు చెరువుల్లో అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట.. కూకట్ పల్లి నల్లచెరువు దాదాపు సిద్ధమవ్వగా.. మరి కొన్ని రోజుల్లో మిగతా 4 చెరువులు (బమృక్ను ద్దౌలా చెరువు, ఉప్పల్ నల్లచెరువు, తమ్మిడికుంట, సున్నం చెరువు) కూడా సిద్ధమౌతాయి. తర్వాత మరో 13 చెరువుల అభివృద్ధిని చేపడతాం. వర్షాకాలం వరద నివారణకు.. ఎండా కాలం నీటి కష్టాలకు చెక్ పెట్టడానికి చెరువులు ఎంతో దోహదపడతాయి. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన మార్గంలోనే మనం ప్రయాణిస్తున్నాం. వందేళ్ల క్రితం వరదల నివారణకు రెండు అతి పెద్ద జలాశయాల (ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్)ను నిర్మించి దిశానిర్దేశం చేశారు. ఆ మార్గంలోనే ప్రయాణిస్తున్నాం. ఫ్లడ్ ఫ్రీ సిటీగా దేశంలో ఆదర్శంగా మన నగరం మారనుంది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడొద్దన్నందుకే..!

(మొదటి పేజీ తరువాయి)



ఇక పెద్ద కొడుకు రవీందర్ ఇంటర్ పూర్తి చేసి ఏ పనీ చేయకుండా బెట్టింగ్ ఆడుతూ డబ్బులు వృధాగా పోగొట్టుతున్నాడు. బెట్టింగుల కోసం తెలిసిన వారి వద్ద అప్పులు సైతం చేస్తున్నాడు. ఈ క్రమంలో చిన్న కుమారుడి చదువుకు డబ్బులేక హనుమంతు సొంతూరులోని భూమి తాకట్టు పెట్టి రూ.6 లక్షలు తెచ్చాడు. అయితే ఆ డబ్బుపై కన్నేసిన రవీందర్ బ్యాంకులో వేస్తే భద్రంగా ఉంటుందని మాయమాటలు చెప్పి.. తన అకౌంట్‌లో రూ.2.5 లక్షలు జమ చేయించుకున్నాడు. ఈ డబ్బు మొత్తం బెట్టింగ్ యాప్‌లో పెట్టి పోగొట్టాడు. అకౌంట్‌లో ఉన్న డబ్బులు విత్ డ్రా చేద్దామని తండ్రి అడిగిన ప్రతీసారి ఏదోసాకు చెప్పి తప్పించుకోసాగాడు. మరోవైపు కొడుకు బెట్టింగ్‌ల యవ్వారంపై తండ్రి కొడుకుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తండ్రిపై కక్ష పెంచుకున్నాడు రవీందర్. మంగళవారం మధ్యాహ్నం మరోమారు డబ్బుల గురించి తండ్రి హనుమంతు కొడుకును నిలదీశాడు. దీంతో తన ఫ్రెండ్ డబ్బులు ఇచ్చేందుకు వస్తున్నాడని చెప్పి.. ఎన్టీఆర్ నగర్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తండ్రిని తీసుకెళ్లాడు. సర్‌ప్రైజ్ అని చెప్పి తండ్రి కళ్లకు గంతలు కట్టిన రవీందర్.. అప్పటికే అనతో తెచ్చుకున్న కత్తితో తండ్రి గొంతులో పొడిచాడు. దీంతో హనుమంతు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు



# మంత్రి అడ్లూరి ని కలిసిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం బృందం

- **అక్రిడిటేషన్ కమిటీ, ఎస్సీ కమిషన్ లో భాగస్వామ్యం కై విజ్ఞప్తి**

**హైదరాబాద్,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గురువారం హైదరాబాదులోని సచివాలయంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు పోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేలకు పైగా మాదిగ,అనుబంధ కులాల జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. వృత్తి నిర్వహణలో జర్నలిస్టులకు దాడులు, బెదిరింపులు నిత్య కృత్యమవుతున్న నేపథ్యంలో బాధితుల్లో భరోస నింపేందుకు, దాడుల ఘటనలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేందుకు ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులుగా భాగస్వామ్యం కల్పించడంతోపాటు లో మాదిగ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కమిటీలో అవకాశం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

# వైరా వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు...

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు)**



మహాలక్ష్మి అమ్మవారి యొక్క ఆశీస్సులు అందరిపై చూపాలని అమ్మవారి యొక్క కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరికి కలగాలని వాసవి క్లబ్ వైభవం వైరా జిల్లా ప్రతినిధులు పెనుగొండ ఉపేంద్రరావు గ్రంధి ప్రవీణ్ తెలియజేశారు. మహాలక్ష్మి మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద వాసవి క్లబ్ వైభవం వైరా అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పట్టు చీర, సారె ,అలంకరణ సామగ్రి తదితర వస్తువులను దేవాలయ పురోహితులు రాజశేఖర్ శర్మ కి అందజేస్తూ వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ వైభవం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు మిట్టపల్లి రాఘవరావు తాడికొండ రాము, కొణతం రాజారావు మిట్టపల్లి శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని అమ్మవారు ఆశీర్వచనాలు అందించారు.






# సతీష్ యాదవ్‌కు డాక్టరేట్ రావడం వనపర్తి కి గర్వకారణం

**వనపర్తి, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్‌కు డాక్టరేట్ బిరుదు లభించడం వనపర్తికి గర్వకారణంగా నిలిచింది.

ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో ఆయన నివాసంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ తరపున శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ జి.టి. శ్యామ్, జిల్లా అధ్యక్షుడు సి. విశ్వం బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల ఆంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ గొర్ల శైలన్ కుమార్ పాల్గొన్నారు.అదే విధంగా, పలు సంఘాల నాయకులు, మిత్రులు, ఆప్తులు కూడా విడివిడిగా సతీష్ యాదవ్‌ను సన్మానం చేశారు. ఆయన ఎన్నో సంవత్సరాలుగా స్వప్రయోజనాల కోసం కాకుండా ప్రజాసేవ చేస్తూ వచ్చినందుకు ఈ గౌరవం ఒక కలికితురాయని, ప్రజల కోసం చేస్తున్న కష్టానికి ఇది ఒక చిన్న కానుక అని ఎస్.ఎల్.ఎన్. రమేష్, బి సి నాయకురాలు మధులత దంపతులు పేర్కొన్నారు.

భవిష్యత్తులో సతీష్ యాదవ్ మరిన్ని మెట్లు ఎక్కి సమాజ సేవలో మరింత బలాన్ని అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ను కలిసిన మల్లవరం రైతులు..

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన రైతులు పూనాటి కోటేశ్వరరావు, పుప్పాల శివరామకృష్ణ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయనకు వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లు, కల్వర్టులు నిర్మించాలని, సుమారు ఒక కోటి 14 లక్షల ఎస్టిమేషన్ పత్రాన్ని ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల కోసం వినతిపత్రం అందించామని, దీంతో ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మల్లవరం గ్రామ రైతులు ఉన్నారు.

# మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజిస్తూ పండుగ జరుపుకోవాలి

- **పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత ఆకుతోట శాంతారాం కర్ణ.**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హసన్ పర్తి గ్రామం 66 డివిజన్ లోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతపై 1000 కరపత్రాల ఆవిష్కరణ పాఠశాల ప్రిన్సిపల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పరమ పవిత్రమైన పండుగలలో ఒకటైన వినాయక చవితి ప్రకృతి సహజ సిద్ధంగా లభించే మొక్కలు ఆకులతో జరుపుకోవాలని పాశ్చాత్య పోకడలతో మితిమీరిన ఆనందం కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేస్తున్న విగ్రహాలకు పూజ చేస్తూ చెరువులో నిమజ్జనం చేయడం వలన చెరువులు కలుషితమవుతున్నాయి. కనుక మట్టి తో చేసిన వినాయక విగ్రహాలను పూజిస్తూ ప్రకృతిలో లభించే వనమూలికలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా 1500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థుల చే తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.







# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**పెద్దమందడి,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి గ్రామానికి చెందిన మాసమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మాసమ్మ నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మృతురాలి అంత్యక్రియల కోసం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, టైలర్ రవి, టిఎంఆర్ నాయకుడు ఎస్. రాఘవేందర్, గట్టు రాజశేఖర్, ఎస్. కృష్ణ, జి. ఆంజనేయులు, చిన్న మన్యం కె. శ్రీనివాసులు, ఎస్. శివకుమార్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు మృతి

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామ పంచాయతీలో గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న రేణిగుంట్ల ఐలయ్య గురువారం ప్రమాదవశాత్తు మృతి చెందగా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అతని పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు ఐలయ్యకు భార్య ప్రమీల ముగ్గురు కుమార్తెలు కలరు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హరిదాస్యం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న గౌడ్, కార్యదర్శి అనగాని రవీందర్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతల్ల సదానందం, జిల్లా అధ్యక్షుడు తగరం శివ, మండల అధ్యక్షుడు బండి రమేష్, సాయిని శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మల్కాజ్గిరి, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక సహాయం అందజేశారు. నేరెడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌కు చెందిన భీమేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ నేపథ్యంలో ఆయన సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం నుంచి రూ.2,00,000 (రెండు లక్షల రూపాయల) విలువైన ఎల్ఓసి మంజూరైంది. ఎమ్మెల్యే స్వయంగా భీమేశ్వరరావుకు ఎల్ఓసి పత్రాన్ని అందజేసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టసుఖాల్లో తోడ్పడటానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరమని, ప్రతి అర్హుడూ ఈ సహాయాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా లబ్ధిదారుడు భీమేశ్వరరావు సీఎం కేసీఆర్, ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, మధుసూదన్ రెడ్డి, రమేష్, సర్వే నరేష్, నవీన్, రాజు తదితరులు పాల్గొని లబ్ధిదారుడిని అభినందించారు.



# సీసీ రోడ్డును పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

**నాచారం, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గురువారం పర్యవేక్షించారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులను డిఈ బాలకృష్ణ, ఏఈ వినీత్‌లతో కలిసి ఆయన పరిశీలించారు.

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ రహదారి పనులు ప్రారంభం కావడంతో స్థానిక బస్తీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, దేవులపల్లి యాదగిరి, అశు కట్ట, బుచ్చన్న గౌడ్, రవి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్వెటర్ అందజేసిన రేగుల రమేష్ ముదిరాజ్

**కీసర, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు):**




కీసర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కీసర ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్న రేగుల రమేష్ ముదిరాజ్, కీసరగుట్ట ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఉన్న తన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, ఆసుపత్రి వైద్యాధికారి డా. వనజ కు ఇన్వెటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక రాజకీయ, సామాజిక నాయకులు, మీడియా ప్రతినిధులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా సూర్య పత్రిక రిపోర్టర్ గణేష్, క్యూ న్యూస్ రిపోర్టర్ కిషోర్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పండుగ రాజలింగం ముదిరాజ్, కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రేగుల రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. స్థానిక ప్రజలకు అనుకూలంగా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా ముదిరాజ్ సంఘం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, వైద్య సదుపాయాల అభివృద్ధికి సామాజిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

డా. వనజ మాట్లాడుతూ, సంఘం తరపున అందజేసిన ఇన్వెటర్ తమకు మరింత ఉత్తేజాన్ని కలిగించిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# అంగన్వాడి టీచర్లకు ట్యాబ్ లను అందించాలి

- అంగన్వాడి టీచర్లు నారాయణమ్మ, రమాదేవి

**పెద్దమందడి,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**



అంగన్వాడి టీచర్లకు ట్యాబ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అంగన్వాడీ టీచర్లకు 5జి ట్యాబ్ లను అందించాలని గురువారం ఒక ప్రకటనలో అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, రమాదేవి డిమాండ్ చేశారు. అంగన్వాడీ సమస్యలు గురించి.... పోషణ ట్రాకర్ లో ఫోటోలను క్యాప్చర్ వాళ్ళ చేయడం టీచర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని అన్నారు. 2020 ఫోన్లు ఇచ్చి నెల మొత్తం 2జీ వాడాలి అన్నారు. లోకేషన్ ట్రాకర్ యాప్ వచ్చింది. డైలీ అటెండన్స్ మాత్రమే వేయలి అన్నారు. ఆరు నెలల తరువాత 73 సంవత్సరాల పిల్లలకి ఇంటి వద్దకే ఇవ్వాలి అన్నారు. తరువాత చిన్నారుల హాజరు, గర్భిణీ బాలింతల హాజరు వేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల 05 సంవత్సరాలు వేయాలనీ ఇలా ఒకటి తరువాత ఒకటి ఇస్తూనే ఉన్నారు. ఎన్ హెచ్ టి ఎస్ యాప్ 2020వచ్చింది... అందులో కూడా ఇలాగే.... ఇచ్చింది. 2జీ యాప్ లు రెండు.2024 నవంబర్ నుండి ప్రిస్కూల్ ముఖాలు ఫోటోలు తీయడం, డైలీ హాజరు అలాగే పిల్లలు తల్లితండ్రు లు గర్భిణీ+బాలింత ల ఫేస్ క్యాప్చర్ ప్రతి నెల తీయాలి అంటూ.. అధికారులు వెంబడి పడుతున్నారు. వాళ్లు ఇచ్చింది 2జీ ఫోన్లు నేల మొత్తం వాడాలి. దీనిని సరిగా వాడితే ఒకరోజు కూడా రాదు. అలాంటిది నెల మొత్తం వాడాలంటారు. దీనివలన పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని అంగన్వాడి టీచర్లు వాపోతున్నారు. చిన్న ఫోన్లో ద్వారా అధికారులు ఇచ్చిన పనిని పూర్తి చేయలేక పని భారం ఎక్కువైందని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదని వారు తెలిపారు. ఫోటో క్యాప్చర్, రోజువారి హాజరు వంటి అనేక పనుల పైన అధికారుల ఒత్తిడితో ఇబ్బందులకు గురవుతున్నామని ఆరోపిస్తున్నారు. ప్రిస్కూల్ నడవాలి అంటూనే ఫేస్ క్యాప్చర్ చేయడానికి టైం తీసుకుంటుంది ఆధార్ అప్డేట్ చాలా సమయం పడుతుందన్నారు. ప్రతినెలా ఫేస్ క్యాప్చర్ చేయాలి.... అంటే ప్రతి నెల పది రోజులు పడుతుంది . ఫోన్లు సహకరించక అంగన్వాడి టీచర్లకు ఇబ్బందులు అర్థం చేసుకొని వెంటనే ప్రభుత్వం ట్యాబ్ లను అందించి ట్రైనింగ్ ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే అంగన్వాడి భవనం అద్దె సంవత్సరం అవుతుంది. సిలిండర్ బిల్స్ , కూరగాయలు బిల్స్, రావడం లేదు... ప్రతి బుధవారం గుడ్డు బిర్యానీ పెట్టాలి అంటారు... మసాలాలు ఇవ్వరు... ఒక పిల్లవాడికీ రోజు కి 60 పైసలు.. గర్భిణీ,బాలింతలకి 110పైసలు.. గవర్నమెంట్ కట్టిస్తుంది... అధికారులు మెనూ ప్రకారం ఫుడ్ పెట్టాలి అంటారు.... ఎలా? సాధ్యం అవుతుంది. ఇప్పుడు ఏమి కొనాలి అన్న రేట్ విపరీతంగా పెరిగాయి.. కానీ అంగన్వాడీ కి మాత్రం పని పెరుగుతుంది..తప్ప మెన్ ఛార్జీ పెంచడం లేదు. వెంటనే అంగన్వాడి సమస్యలను పరిష్కరించి అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్ లను అందించాలని డిమాండ్ చేశారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభల్లో ఏఐవైఎఫ్ ప్రతినిధుల సందడి

**మేడ్చల్, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు):**



మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని మహారాజా గార్డెన్స్‌లో నిర్వహించిన సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల్లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రతినిధి బృందం ఘనంగా పాల్గొంది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా ఎంపికైన ప్రతినిధులు మహాసభలకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ యువత సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఉపాధి హక్కులను యువతకు నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం దేశంలోని యువతను మతం మత్తులో ముంచడానికి ప్రయత్నిస్తున్నదే తప్ప, దేశ అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, నిరుద్యోగ సమస్య పరిష్కారం, రాజీవ్ యువ వికాసం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మహాసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

# జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకున్న జిహెచ్ఎంసి

- 12 ఏళ్లుగా సాగిన పోరాటానికి ముగింపు
- కాంప్లెక్స్‌లోని 10 షట్టర్లకు జిహెచ్ఎంసి అధికారులు తాళాలు
- షట్టర్లను టెండర్ల ద్వారా నిరుద్యోగ యువతకు కేటాయించాలని డిమాండ్

**ఏఎస్ రావునగర్, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు):**




ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్ రావునగర్ డివిజన్ జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎట్టకేలకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) స్వాధీనం చేసుకుంది. గురువారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఎస్టేట్స్ ఆఫీసర్ లావణ్య సిబ్బందితో కలిసి కాంప్లెక్స్‌లోని 10 షట్టర్లకు తాళాలు వేసి స్వాధీనం ప్రక్రియ పూర్తి చేశారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ షాపింగ్ కాంప్లెక్స్ ఇన్నాళ్లు కాలనీ సంక్షేమ సంఘం ఆధీనంలో ఉండేది. దీని స్వాధీనంపై సంవత్సరాలుగా వివాదం కొనసాగుతూ వచ్చింది. సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ, "దాదాపు 12 ఏళ్లుగా సాగిన మా పోరాటానికి ఇది ఫలితం. అనేకసార్లు విజ్ఞప్తులు, ఫిర్యాదులు చేసిన తర్వాత ఈ రోజు సమస్య పరిష్కారమైంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా మన డిమాండ్ నెరవేరింది" అని తెలిపారు.

జిహెచ్ఎంసి ఎస్టేట్ విభాగం అధికారులతో పాటు ఈ సమస్యను ప్రజల ముందుకు తీసుకువెళ్లిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు గగన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

అలాగే, స్వాధీనం చేసుకున్న షట్టర్లను ఓపెన్ టెండర్ల ద్వారా నిరుద్యోగ యువతకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాలుగా అద్దె రూపంలో వసూలైన దాదాపు ఒక కోటి రూపాయలను ప్రభుత్వం రికవరీ చేయాలని కోరారు. అవసరమైతే ఈ విషయమై న్యాయపోరాటం కూడా చేస్తామని గగన్ కుమార్ స్పష్టం చేశారు.

# ఊరూరుకి బీఆర్ఎస్ సంక్షేమాలు – ఇంటింటికీ కేసీఆర్ పథకాలు

- సముద్రాల గ్రామంలో బీఆర్ఎస్ సమావేశం ఘనంగా
- తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హాజరు
- ప్రజల మద్దతుతోనే సంక్షేమం సాధ్యమని వ్యాఖ్య

**స్టేషన్ ఘనపూర్: /ఆగస్టు 21/తెలంగాణ ముచ్చట్లు**



జనగాం జిల్లా స్టేషన్‌ఘనపూర్ మండలంలోని సముద్రాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

రాజయ్య మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రతి ఇంటికీ చేరాయి. రైతులకు రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు ఊరూరి వ్యవసాయాన్ని రక్షిస్తున్నాయి. విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ, పింఛన్లు, కిట్లు - ఇవన్నీ సాధారణ ప్రజల జీవితాలను మార్చిన సంక్షేమ పథకాలు" అని తెలిపారు.

అలాగే, "ప్రజల మద్దతు ఉంటేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. బీఆర్ఎస్ సంక్షేమ పాలనతో సముద్రాల వంటి గ్రామాలు కూడా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయి. ఈ సంక్షేమ ఫలితాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం పార్టీ ధ్యేయం" అని రాజయ్య అన్నారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ జనగాం జిల్లా నాయకులు అక్కెనపల్లి బాలరాజు, ఎస్టిహెచ్ సెల్ మండల అధ్యక్షులు జెపాల్ నాయక్, ఎస్సి సెల్ జిల్లా నాయకులు మరపాక మనోహర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలా కుమార్, ఎస్టిహెచ్ సెల్ మండల నాయకులు గుగులోత్ సమ్మన్న, గ్రామ శాఖ అధ్యక్షులు పిడుగు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# బోనాల ఉత్సవంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

**మేడ్చల్, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**

మహేశ్వరం మండల కేంద్రంలోని పోచమ్మ బోనాలను గురువారం రోజు స్థానికులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు (ఐపీఎస్) ప్రత్యేక ఆకర్షణగా హాజరయ్యారు. ఆయనతో పాటు మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి, ఏసీపీ జానకీ రెడ్డి కూడా పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల ఉత్సవాలు సాంప్రదాయ బద్ధంగా సాగగా, స్థానిక మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

# సత్తుపల్లి పట్టణ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ.

**సత్తుపల్లి, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు):**



సత్తుపల్లి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందించారు.

పట్టణానికి చెందిన 28 మందికి మొత్తం 9,88,500 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారుల కుటుంబాల ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు.

కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సంఘం అధ్యక్షుడు దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షురాలు తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, నాయకులు చల్లగుళ్ల నరసింహరావు, చల్లగుళ్ల కృష్ణరావు, కమల్ పాషా, ఐ శ్రీను, విరివాడ నాగభూషణం, మహిళా నాయకురాలు కుమారి, మానుకోట ప్రసాద్, జీవన్, టోపీ శ్రీను, వలి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో సిపిఎం మండల కమిటీ సమావేశం!

**దమ్మపేట, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు):**



దమ్మపేట మండల సిపిఎం పార్టీ కమిటీ సమావేశం సుందరయ్య భవనంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైందని విమర్శించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో రైతాంగానికి యూరియా అత్యవసరమని, సాకులు చెప్పకుండా ప్రతి రైతుకు సరిపడా యూరియా కట్టలు నిబంధనలు లేకుండా అందించాలన్నారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడం, భారీ వర్షాల వలన విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్తాచెదారం తొలగించి ప్రజారోగ్యానికి ముప్పు రాకుండా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు, మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు, కొప్పుల శ్రీనివాసరావు, మొరంపూడి కేశవరావు, ఆబోతు చెన్నకేశవులు, కొలిక్కిపోగు శ్రీనివాసరావు, కారం లెనిన్, మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎంటోమాలజిస్ట్ ని కలిసిన నాచారం కాంగ్రెస్ నాయకులు

**నాచారం, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**



ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్‌లో ఎర్రకుంట పటేల్‌కుంట చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. స్థానికుల డిమాండ్ మేరకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేష్ రెడ్డి చొరవతో ఎఫ్‌టీసీ మెషిన్ సహాయంతో చెరువులో పేరుకుపోయిన గుర్రేపుడెక్క తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి.

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ఎంటోమాలజిస్ట్ మాధవ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వారం రోజుల్లో చెరువులోని గుర్రేపుడెక్కను పూర్తిగా తొలగించాలని, తొలగించిన ఆకులను వెంటనే తరలించాలని, తద్వారా ప్రజలు దోమల సమస్యల నుండి విముక్తి పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గద్ద క్రాంతి కిషోర్, మాజీ కౌన్సిలర్ కృష్ణరెడ్డి, షాహిద్, రషీద్, శంకర్, ప్రవీణ్, రేవంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కాప్రాలో సి.సి. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**కాప్రా, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్‌లోని నాయక్ నగర్ బంజారా కాలనీలో కొత్త సి.సి. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ, "నాయక్ నగర్ బంజారా కాలనీలో పగిలిపోయి గుంతలమయమైన రోడ్ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొత్త రోడ్ల నిర్మాణంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది" అని తెలిపారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కూడా సూచించారు.

అదనంగా, శ్రీనగర్ కాలనీలోని శ్రీరామ్‌నగర్ నుండి కాప్రా ఎమ్మార్వో ఆఫీసు వరకు సి.సి. రోడ్డు నిర్మాణం పూర్తయిందని ఆయన తెలిపారు. ఈ అభివృద్ధి పనులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితమని విఠల్ నాయక్ అభినందించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, కాలనీ వాసులు పార్వతి నాయక్‌తో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్ల పంపిణీ.!

**సత్తుపల్లి, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు):**




సత్తుపల్లి మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు శానిటరీ నాప్కిన్లు పంపిణీ చేశారు. కోడ్ హోప్ గ్లోబల్, సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 752 మంది విద్యార్థినులు లబ్ధి పొందారు. అదనంగా ఐదు పాఠశాలలకు ఇన్సినిరేటర్లు అందజేశారు.

సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినులు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించి, ఉన్నత విద్య సాధించి జీవితంలో స్థిరపడాలని సూచించారు.


అమెరికాలో చదువుకుంటూ పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ సంపాదించిన డబ్బుతో సేవా కార్యక్రమం చేపట్టిన విద్యార్థినులు బొలుసు అన్య, బొల్లినేని పల్లవి, ఆళ్ల లిఖితశ్రీలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గంలో సమన్వయం చేసిన సంస్థ ప్రతినిధి ఎం నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావును ప్రశంసించారు.

కార్యక్రమంలో తోట సుజలారాణి, ప్రధానోపాధ్యాయులు శైలకుమారి, జయరాజు, నాగమణి, అజయ్ కుమార్, సమద్, సత్యనారాయణ రెడ్డి, రియాజుద్దీన్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భట్రాజులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పించాలి..

- సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రామకోటమరాజు..

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు)**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి కులానికి చెందిన భట్రాజులకు ప్రాధాన్యం కల్పించాలని ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రామకోటమరాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తల్లాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి భట్రాజులు అండగా ఉండి ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి స్వాగతిస్తున్నామని, బీసీల్లో కొన్ని వర్గాలకు మాత్రమే న్యాయం జరుగుతుందని, అలా కాకుండా అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భట్రాజులు విద్య, వైద్య అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అదేవిధంగా కొన్ని కుటుంబాలు వెనకపడ్డాయని, వారికి భట్రాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. స్థానిక సంస్థల్లో ప్రాధాన్యమిస్తూ నామినేటెడ్ పదవులను కూడా అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల జిల్లా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**అదేవిధంగా:-**

గురువు స్థానంలో ఉండి ఎంతో మంది వ్యక్తులను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దమన్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో బట్రాజు సంఘ పెద్దలు మందపాటి వెంకటరాజు, ధూపాటి భద్రరాజు, బహటం కృష్ణంరాజు, ధూపాటి శ్రీనివాసరాజు, సరికొండ నాగరాజు, సీతారామరాజు, కోటిసూర్యరాజు, తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి....

- చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్.ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి...
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్.ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం నాడు కల్లూరు డివిజన్లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల కూరగాయలు భద్రపరిచే స్టోర్ రూమ్ మరియు స్టాక్ రూమ్ విద్యార్థినిలకు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల యొక్క చరిత్ర స్టేట్ లెవెల్ లో మార్మోగిపోయిందని, విద్యార్థినిలకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు కంప్లైంట్ లు వస్తూనే ఉన్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని, మెనూ ప్రకారము పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు వండిన ఆహారము ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. పిల్లలకు వంట చేయడానికి అందించే ఆహార సామాగ్రి పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వంట చేసే సిబ్బందికి అందజేయాలని, వంట చేసే సిబ్బంది వంట పాత్రలను ఒకటికి రెండుసార్లు కడిగి పూర్తి స్థాయిలో శుభ్రమైన తర్వాతనే వంట చేయాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాల పరిసరాలలో రాత్రిపూట విష పూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున పిల్లల ఎవరు బయటికి రాకుండా చూడాలని అన్నారు. హెచ్ఎం ఉపాధ్యాయులు అందరూ స్థానికంగా ఉండాలని, ఏఎన్ఎం ప్రతిరోజు విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, హెచ్ఎం శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లలో రిటైల్ రంగం వృద్ధి డబుల్

దేశంలో రిటైల్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యం తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో బఫర్‌గా పనిచేసే మనదేశ మార్కెట్ ఇందుకు ఊతమిస్తోంది. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారత రిటైల్ రంగం దాదాపు 1.93 ట్రిలియన్ డాలర్ల(రూ. 168 లక్షల కోట్ల)తో రెట్టింపునకు చేరుకుంటుందని డెలాయిట్‌ఫిక్కీ సంయుక్త నివేదిక వెల్లడిరచింది. 2024లో స్పాటింగ్ ఇండియాస్ ప్రైమ్ ఇన్నోవేషన్ మూమెంట్ నివేదిక ప్రకారం, దేశ రిటైల్ రంగం రూ. 75 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో ఈ రంగం ఏటా 10 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోంది. ప్రధానంగా డిజిటల్ వినియోగం, ప్రీమియమైజేషన్‌తో పాటు పట్టణ, ఇతర ప్రాంతాల్లో ఈకామర్స్ వృద్ధి వేగంగా విస్తరిస్తుండటం, వినియోగం బలంగా ఉండటంతో రిటైల్ రంగానికి కలిసి వస్తుంది. జెన్‌జీ తరం ఖర్చుకు వెనుకాడకపోవడంతో కొనుగోలు శక్తి, డిమాండ్ పటిష్టంగా ఉందని నివేదిక వెల్లడిరచింది. ఇటీవల పలు దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు పెరుగుతుండటం, సుంకాల విషయంలో సానుకూలంగా మారుతుండటం, ఎగుమతుల్లో ప్రపంచ బ్రాండ్లతో మన దేశ ఉత్పత్తులు పోటీ పడుతున్నాయి. దీనివల్ల మేడ్‌ఇన్‌ఇండియా వస్తువులకు కొత్త మార్కెట్లు లభిస్తున్నాయని డెలాయిట్ తెలిపింది. ప్రస్తుతం దేశ ఎఫ్‌ఎంసీజీ, రిటైల్ రంగాలు కొత్త దశకు మారుతున్నాయి. డిజిటల్‌ఫస్ట్, ప్రీమియమైజేషన్, క్విక్ కామర్స్ విస్తరణ ద్వారా వృద్ధి వేగవంతంగా కొనసాగుతుందని నివేదిక పేర్కొంది.

# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు బోనస్ ప్రకటన




ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు మంచి వార్తను అందించింది. 202526 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్‌జూన్) కోసం బోనస్ ప్రకటించింది. ఇది ఉద్యోగుల తపనకు గట్టి బహుమతి లాగా మారింది. ఈసారి ఇన్ఫోసిస్ సగటున 80 శాతం పనితీరు బోనస్ చెల్లించనుంది. ఇది ఉద్యోగులకు పంపిన అంతర్గత మెమో ద్వారా తెలిసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈసారి బోనస్ శాతం పెరిగింది. ముందటిసారి సగటు బోనస్ 65 శాతంగా ఉండగా, ఇప్పుడు 80 శాతానికి చేరింది. ఇది ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ అంచనాలను మించి ప్రదర్శన ఇచ్చింది. దీంతో కంపెనీ ఈ ప్రోత్సాహక బోనస్‌ను ప్రకటించింది. 2025 జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం 8.7% పెరిగి ?6,921 కోట్లకు చేరింది. ఆదాయం కూడా 7.5% పెరిగి ?42,279 కోట్లకు చేరింది. ఈ రెండు గణాంకాలు కంపెనీ బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తున్నాయి. ఈసారి బోనస్ ప్రధానంగా బ్యాండ్ 6 లేదా ఆ కింది స్థాయిలో ఉన్న ఉద్యోగులకు వర్తిస్తుంది. అంటే జూనియర్ మరియు మిడ్‌లెవల్ ఉద్యోగులకు ఇది వర్తించనుంది. ఉద్యోగుల పనితీరు రేటింగ్‌ను బట్టి బోనస్ శాతం మారుతుంది. ఉత్కృష్టంగా పని చేసిన ఉద్యోగులకు మంచి శాతం బోనస్ అందనుంది. ఉదాహరణకు :పీఎల్ 6 స్థాయిలో ఉన్న ఉద్యోగులు అత్యుత్తమ రేటింగ్ ఉంటే 85 శాతం బోనస్ పొందతారు. కనీసం 75 శాతం మాత్రం అందుతుంది. పీఎల్ 4 స్థాయి ఉద్యోగులకు 80 నుంచి 89 శాతం మధ్య బోనస్ లభిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరుపై కంపెనీ పెట్టిన నమ్మకానికి నిదర్శనం. ఇన్ఫోసిస్ ఎప్పుడూ తన ఉద్యోగులను ప్రోత్సహించే విధానాన్నే అనుసరిస్తోంది. మంచి ఫలితాల కోసం కృషి చేసిన వారికి గౌరవాన్ని ఇచ్చే విధంగా ఈ బోనస్ పాలసీ ఉండటం గమనార్హం. ఇది ఉద్యోగుల మధ్య సానుకూల వాతావరణాన్ని కలిగిస్తుంది. ఇన్ఫోసిస్ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల నిబద్ధతను మరింతగా పెంచే అవకాశం కల్పిస్తుంది. ఉద్యోగుల ప్రోత్సాహానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. మంచి పనికి మంచి బహుమతి ఇవ్వడం ద్వారా కంపెనీ ఎప్పుడూ ముందుంటుందని చూపించింది. ఈ బోనస్ ప్రకటన ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంగా పనిచేస్తున్న వారికి ఒక మంచి వార్త. ఇది వర్క్ కల్చర్‌ను మెరుగుపరచడమే కాకుండా, కొత్త లక్ష్యాలవైపు మళ్లే ప్రేరణనిస్తుంది. మంచి పనితీరు చేస్తే, గౌరవం తప్పక వస్తుందనే సందేశాన్ని ఈ కంపెనీ మళ్ళీ నిరూపించింది.




# ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ప్రతిపాదన

ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంను జీఎస్టీ నుంచి మినహాయించాలని కేంద్రం ప్రతిపాదించిందని బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఇన్సూరెన్స్ కమిటీ కన్వీనర్ సామ్రాట్ చౌదరి బుధవారం తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ అమలవుతోంది. 13 మంది సభ్యులతో కూడిన మంత్రుల బృందం బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటి అనంతరం ఈ విషయాన్ని వెల్లడిరచారు. జీవిత, ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం తన నివేదికను జీఎస్టీ కౌన్సిల్‌కు సమర్పిస్తుంది. కొన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనలను కూడా ఈ నివేదికలో చేర్చనున్నట్లు ఆయన చెప్పారు. రేట్లను తగ్గించడానికి సభ్యులందరూ ఆమోదం తెలిపారు. కొన్ని రాష్ట్రాలు తమ అభిప్రాయాలను తెలియజేశాయని, రేట్లపై తుది నిర్ణయం కౌన్సిల్ తీసుకుంటుందని పేర్కొన్నారు. బీమాపై కేంద్రం చేసిన మినహాయింపు ప్రతిపాదన ఇటీవల ప్రధాని మోదీ ప్రకటించిన తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చేసింది. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీని మినహాయించడం వల్ల కేంద్రానికి ఏటా దాదాపు రూ.9,700 కోట్ల ఆదాయం తగ్గుతుందని అంచనా వేశామని సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.

# గిగా ఫ్యాక్టరీపై మరో రూ.1200 కోట్ల పెట్టుబడి




అగ్రశ్రేణి బ్యాటరీ తయారీ సంస్థ అయిన అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గిగా ఫ్యాక్టరీపై రూ.1,200 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. లిథియం సెల్ ప్రాజెక్టులో భాగంగా 1 గిగావాట్ సెల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సిద్ధం చేశారు. మలిదశలో 2 గిగావాట్ సెల్ లేదా ఎల్‌ఎఫ్‌పీ సిలిండ్రికల్ సెల్స్ ఉత్పత్తి చేయాలనే ఆలోచన ఈ సంస్థకు ఉంది. దీనిపై ఇప్పటి వరకూ రూ.1,200 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఇంకా రీసెర్చ్ ల్యాబ్, ప్లాంట్, గిగా ఫ్యాక్టరీని పూర్తి చేయటానికి మరో రూ.1,200 కోట్ల పెట్టుబడి అవసరమని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అదనపు పెట్టుబడి పెట్టనున్నట్లు అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ సీఎఫ్‌ఓ వై.దిల్లీ బాబు తెలిపారు. దీంతో గిగా ఫ్యాక్టరీపై పెట్టుబడి రూ.2,400 కోట్లకు చేరుతుంది. గిగా ఫ్యాక్టరీని తెలంగాణలోని దివిటిపల్లిలో నిర్మిస్తున్న విషయం విదితమే. ఆటోమోటివ్, స్టోరేజీ విభాగాలకు అవసరమైన బ్యాటరీ ఉత్పత్తులను ఈ ఫ్యాక్టరీ అందిస్తుంది. దశలవారీగా 16 గిగా వాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఇక్కడ సమకూర్చుకోవాలనేది కంపెనీ యాజమాన్యం ఆలోచనగా ఉంది. ముందుగా ఈ ప్లాంట్‌లో ఎన్‌ఎంసీ(నికెల్ మాంగనీస్ కోబాల్ట్) సెల్స్ ఉత్పత్తి చేస్తారు. వీటిని ప్రధానంగా ద్విచక్ర వాహనాల్లో వినియోగిస్తారు. బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ యూనిట్ ఒకటి తిరుపతిలో ఉండగా, దివిటిపల్లిలో మరొక బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ యూనిట్‌ను సిద్ధం చేసిన విషయం విదితమే. కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (సీక్యూపీ), రీసెర్చ్ ల్యాబ్‌కు సంబంధించి యంత్ర పరికరాలు ఆర్డర్ చేశారు. రీసెర్చ్ ల్యాబ్ ఈ సంవత్సరాంతానికి సిద్ధం అవుతుందని అంచనా. వచ్చే ఏడాది మార్చి నాటికి సీక్యూపీ పనిచేసే దశకు చేరుకుంటుందని భావిస్తున్నారు.

# బ్యాంకు ఉద్యోగాల్లో సిబిల్ స్కోర్ పాత్రపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు




కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రక్రియలో సిబిల్ స్కోర్ అవసరం లేదని స్పష్టం చేశారు. బ్యాంకు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో క్రెడిట్ స్కోర్‌ను సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. అయితే, ఆర్థిక క్రమశిక్షణను పాటించే అభ్యర్థులను బ్యాంకులు ఎంపిక చేయడానికి ప్రాధాన్యత ఇస్తాయని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు బ్యాంకు ఉద్యోగ ఆకాంక్షులకు స్పష్టతను తీసుకొచ్చాయి. అయినప్పటికీ, బ్యాంకు ఉద్యోగంలో చేరే సమయంలో అభ్యర్థులు తమ క్రెడిట్ స్కోర్‌ను సమర్పించాల్సి ఉంటుందని మంత్రి పంకజ్ చౌదరి వెల్లడిరచారు. ఇది బ్యాంకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఆర్థిక బాధ్యతను పరిగణనలోకి తీసుకునే విధానంలో భాగమని ఆయన పేర్కొన్నారు. బ్యాంకులు తమ సిబ్బంది నుండి ఉన్నత ప్రమాణాలను ఆశిస్తాయని, ఇందులో ఆర్థిక స్థిరత్వం కూడా ఒక ముఖ్యమైన అంశమని ఆయన ఉద్ఘాటించారు. సిబిల్ రికార్డు అప్‌డేట్ కాని సందర్భాల్లో, అభ్యర్థులు సంబంధిత బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుండి నోఆబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందాలని మంత్రి సూచించారు. ఈ చీూజ అనేది అభ్యర్థి ఆర్థిక బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని నిర్ధారించే ఒక ముఖ్యమైన డాక్యుమెంట్‌గా పనిచేస్తుంది. ఈ విధానం ద్వారా బ్యాంకులు తమ ఉద్యోగుల ఆర్థిక నీతిని నిర్ధారించుకోవడానికి ప్రయత్నిస్తాయని ఆయన వివరించారు.

ఆర్థిక క్రమశిక్షణ ఉన్న వ్యక్తులనే బ్యాంకులు తమ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆశిస్తున్నాయని మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఈ నేపథ్యంలో, బ్యాంకు ఉద్యోగ ఆకాంక్షులు తమ క్రెడిట్ హిస్టరీని సక్రమంగా నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవచ్చని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి మార్గదర్శకంగా నిలుస్తాయి.



# మరోసారి షాకిచ్చిన బంగారం..

మన దేశంలోని ఆడవారికి బంగారానికి వీడిదీయలేని అవినాభావ సంబంధం ఉంది. పెళ్లుళ్లు, పండుగలు, శుభాకార్యాల్లో తప్పనిసరిగా బంగారు ఆభరణాలు ధరించాల్సిందే. అంతేకాదు, బంగారం భద్రత కలిగిన పెట్టుబడిగా భావించే సంప్రదాయం చాలా ఏళ్లుగా కొనసాగుతోంది. అందుకే, వీలైనప్పుడల్లా పసిడిని కొనుగోలు చేయాలనే ఆసక్తి చాలా మందిలో ఉంటుంది. అందుకే చాలా మంది తమకు వీలైనప్పుడల్లా పసిడిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అయితే, ఇటీవల బంగారం ధరలు ఆకాశాన్ని తాకడంతో పేద, మధ్య తరగతి ప్రజలకు అది దూరమైంది. గత ఐదేళ్లలో బంగారం విలువ ఎప్పటికప్పుడు పెరుగుతూ పోయిందే తప్పా లోపలికి దిగొచ్చింది లేదు. ప్రస్తుతం తులం బంగారం ధర రూ.లక్ష దాటేసిన సంగతి తెలిసిందే. ఇదే ట్రెండ్ కొనసాగితే రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గత వారం రోజులుగా బంగారం ధరలు గణనీయంగా తగ్గడంతో మహిళలు సంతోషించి, బంగారం షాపుల వద్ద క్యూలు కట్టారు. కానీ, కొనుగోళ్ల జోరు కొనసాగుతుందనుకుంటుండగానే, గురువారం బంగారం ధరలు మరోసారి పెరగడం అందరికీ షాకిచ్చాయి. దేశీయంగా హైదరాబాద్ నగరంలో స్వచ్ఛమైన 24 క్యారెట్ల గోల్డ్ రేటుపై రూ.600 పెరిగింది. అలాగే, 22 కారెట్ల గోల్డ్ రేటు రూ.500 పెరిగింది. దీంతో ఇప్పుడు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,00,750కు చేరగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,300గా ఉంది. అలాగే, కేజీ వెండిపై రూ.1000 పెరిగి రూ.1,26,000కు చేరింది. ఈ ధరలు ప్రాంతాల్ని, సమయాన్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లతో పాటు ఇతర కొన్ని అంశాలు ఇందుకు దోహదం చేస్తాయి. కాబట్టి కొనుగోలుదారులు ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకోవాలి.

# ఈపీఎఫ్‌వో 'కొత్త' రికార్డ్..

ఉద్యోగుల భవిష్య నిధి.. ఈపీఎఫ్‌వోకు జూన్‌లో నికరంగా 21.89 లక్షలమంది సభ్యులు కొత్తగా జత కలిశారు. ఇది సరికొత్త రికార్డ్‌కాగా.. వార్షికంగా 13.5 శాతం వృద్ధి నమోదైంది. నెలవారీగా చూస్తే ఈ సంఖ్య 9.15 శాతం బలపడింది. కార్మిక శాఖ వెల్లడించిన ప్రొవిజనల్ గణాంకాలివి. వీటి ప్రకారం 2018 ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో పేరోల్ గణాంకాల విడుదల ప్రారంభించాక గరిష్టస్థాయిలో సభ్యులు జత కలడం గమనార్హం! ఉద్యోగ అవకాశాలు పుంజుకోవడం, ఉద్యోగ లబ్ధిపై అవగాహన పెరగడానికి తోడు ఈపీఎఫ్‌వో ప్రభావవంత కార్యక్రమాలు ఇందుకు దోహదపడినట్లు కార్మిక శాఖ పేర్కొంది. కాగా.. 2025 జూన్‌లో 10.62 లక్షలమంది కొత్త సబ్‌స్క్రయిబర్లు ఎన్‌రోల్ అయ్యారు. 2025 మేతో పోలిస్తే 12.7 శాతం అధికంకాగా.. వార్షికంగా 3.6 శాతం వృద్ధి ఇది. వీరిలో 18-25 మధ్య వయసు కలిగినవారి సంఖ్య 6.39 లక్షలమంది. అంటే 60 శాతానికిపైగా వాటా వీరిదే.

ఈ గ్రూపులో నికర పేరోల్ జమలు 9.72 లక్షలుగా నమోదైంది. ఇంతక్రితం వైదొలగినవారు సుమారు 16.93 లక్షలమంది 2025 జూన్‌లో ఈపీఎఫ్‌వోకు జత కలిశారు. ఈ కాలంలో 3.02 లక్షలమంది మహిళలు ఈపీఎఫ్‌వో కొత్త సబ్‌స్క్రయిబర్లుగా చేరారు. 2025 మే నెలతో పోలిస్తే ఇది 15 శాతం అధికం. నికర పేరోల్ జమల్లో మహిళల సంఖ్య 4.72 లక్షలుగా నమోదైంది. రాష్ట్రాలవారీగా పేరోల్ గణాంకాలు చూస్తే 20 శాతంతో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలవగా.. తెలంగాణ, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్ తదితరాలు 5 శాతం చొప్పున వాటా ఆక్రమించాయి.

EPFO



## మసీదుపై కాల్పులు.. 50 మంది మృతి

నైజీరియాలోని కాట్సినా రాష్ట్రంలో దారుణ ఘటన వెలుగుచూసింది. మలుంఫాషి జిల్లాలోని ఉంగువాన్ మాంటా పట్టణంలో మంగళవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఓ మసీదుపై ముష్కరులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 50 మందికి మృతిచెందగా, ముష్కరులు 60 మందికి పైగా బంధీలుగా చేసి తీసుకెళ్లారు. తెల్లవారుజామున మసీదులో ప్రార్థనలు జరుగుతుండగా దుండగులు మోటారు సైకిళ్లపై వచ్చి ఈ దాడి చేశారని ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. అంతేకాదు పలు గ్రామాలపై కూడా దాడులకు పాల్పడ్డారని చెప్పారు. ఇది ఉగ్రవాదుల పనేనని స్థానిక అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదు.కాగా, మలుంఫాషికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యుడు అమీను ఇబ్రహీం దాడిపై స్పందించారు. ఇది తమ సమాజంపై జరిగిన అత్యంత క్రూరమైన దాడిగా పేర్కొన్నారు. ఇందులో కనీసం 30 మంది మరణించారని, 20 మంది సజీవ దహనం అయ్యారని అన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకుని భద్రతా దళాలు సంఘటనా స్థలానికి చేరుకునే లోపే అనేక ఇళ్లు కూడా తగలబడిపోయాయని ఆయన చెప్పారు. దుండగులు స్త్రీలను, బాలికలను ఈడ్చుకెళ్లిన భయానక దృశ్యాలను ప్రాణాలతో బయటపడినవారు వివరించారు. కాగా, వాయువ్య నైజీరియాలో ఇటీవలి కాలంలో గ్రామాలు, రహదారులను లక్ష్యంగా చేసుకుని స్థానికంగా బందిపోట్లు అని పిలువబడే సాయుధ ముఠాల దాడులు ఎక్కువయ్యాయి. వీళ్లు డబ్బు కోసం కిడ్నాప్, దోపిడీలకు పాల్పడతుంటారని అంటున్నారు. అయితే తాజాగా జరిగిన దాడిలో 50 మంది మృతి చెందడం కలకలం రేపుతోంది.



## కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కామెంట్స్..

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి పార్టీ విధానాలకు వ్యతిరేకమైన స్టాండ్ తీసుకున్నారా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది.కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో పీఎం నుంచి మంత్రుల వరకు ఎవరైనా 30 రోజుల పాటు జైలులో ఉంటే వారి అధికారాన్ని తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ బిల్లులను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుండగా.. థరూర్ మాత్రం వీటికి మద్దతుగా మాట్లాడారు.'జైల్లో 30 రోజులుంటే మంత్రిగా ఎలా కొనసాగుతారు? ఇది కామన్ సెన్స్ కదా. ఈ బిల్లులో ఎలాంటి తప్పు ఉన్నట్లు నాకు అనిపించడం లేదు. అయితే ఇంకేమైనా కోణం ఉందేమో అని తెలియాలంటే బిల్లు మొత్తం చదవాలి' అని థరూర్ అన్నారు. దీంతో ఆయన మరోసారి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శలు వచ్చాయి. వీటిపై వివరణ ఇచ్చిన తిరువనంతపురం ఎంపీ.. 'బిల్లుపై విపక్షాలు ఒక స్టాండ్ తీసుకోవడానికి ముందే నేను మీడియాతో మాట్లాడాను. జైలుకెళ్లిన వాళ్లు పదవులకు రాజీనామా చేయాలనే ఆలోచన మంచిదేనని నేను చెప్పా. ప్రభుత్వం తెచ్చిన బిల్లును నేను సమర్థించలేదు, అందుకని వ్యతిరేకించలేదు. మొత్తం చదివిన తర్వాతనే ఒక నిర్ణయం తీసుకుంటానని చెప్పాను. మీడియా నా వ్యాఖ్యలను వక్రీకరించింది' అని వివరణ ఇచ్చారు.

## వరంగల్‌లో కేంద్ర ఆరోగ్య సేవల కేంద్రం ప్రారంభించాలి

- ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సదుపాయాలకు అత్యవసరం
- వరంగల్ ఎంపీ కావ్య వినతికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
- త్వరలోనే ప్రారంభానికి కృషి చేస్తానన్న హామీ

**న్యూఢిల్లీ,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**



కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డాను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్‌లో ఇప్పటికే ఆమోదం పొందిన కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవల కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్‌లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారని, కేంద్ర ఆరోగ్య సేవల సౌకర్యం లేకపోవడం వల్ల వారు హైదరాబాద్ లేదా ఇతర నగరాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వస్తోందని తెలిపారు. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.
ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వరంగల్‌లో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం ఆమోదం తెలిపినప్పటికీ, ఇంకా ప్రారంభం కానందువల్ల ఉద్యోగులు, పెన్షనర్లు నష్టపోతున్నారని ఆమె పేర్కొన్నారు. వెంటనే వైద్య సిబ్బంది నియామకం చేపట్టి, శాశ్వత భవనం కేటాయించి కేంద్రాన్ని ప్రారంభించాలని మంత్రి జె.పి. నడ్డాను కోరారు.ఎంపీ వినతికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి జె.పి. నడ్డా, వరంగల్‌లో ఆరోగ్య సేవల కేంద్రం ప్రారంభానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి.. రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం




భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. ఇందులోభాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన, తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ మాస్కోలో కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకుసాగాలన్నారు. పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ ఏడాది చివరలో భారత్‌లో పుతిన్ పర్యటనకు సంసిద్ధత లక్ష్యంతో విదేశాంగ మంత్రి పర్యటన కొనసాగుతోంది. ఈసందర్భంగా ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ పిలుపునిచ్చారు. ఎక్కువగా, విభిన్నంగా చేయడమే ఇరువురి వాణిజ్యసూత్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని గుర్తుచేసిన ఆయన.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు.

## స్వర్గానికి వెళ్లేందుకే.. శాంతి ప్రయత్నాలపై ట్రంప్



రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న ఘర్షణలను నివారించడానికి తాను చేస్తున్న ప్రయత్నాలకు ఆధ్యాత్మిక ఆకాంక్షలే కారణమని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. స్వర్గంలో చోటు సంపాదించుకోవడానికి ఈ ప్రయత్నాలు దోహదపడతాయని తాను భావిస్తున్నానని తెలిపారు. 'ఫాక్స్ అండ్ ఫ్రెండ్స్' టాక్ షోకు ఆయన మంగళవారం ఫోన్ ఇంటర్వ్యూ ఇస్తూ ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేయడానికి తాను ఎందుకు చర్యలు చేపట్టాల్సి వచ్చిందనే విషయంపై సరికొత్త వివరణ ఇచ్చారు. యుద్ధ నివారణ కోసం రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలెన్‌స్కీ మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తున్నానని చెప్పుకొచ్చారు.'యుద్ధంలో వారానికి ఏడు వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా రక్షించగలిగితే స్వర్గానికి పోతానన్నది నా భావన. దానికోసం ప్రయత్నించాలని అనుకుంటున్నా. నేను సరిగా పనిచేయడం లేదని అంటున్నారు. నిజంగా నేను అట్టడుగు స్థానంలో ఉన్నా. కానీ నేను స్వర్గానికి వెళితే మాత్రం అందుకు ఇది ఓ కారణం అవుతుంది' అని ఫాక్స్ న్యూస్ అతిథుల నవ్వుల మధ్య ట్రంప్ తెలిపారు. దక్షిణాసియా వ్యవహారాల్లో గతంలో జోక్యం చేసుకున్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ప్రస్తుత ప్రయత్నాలను దానితో పోల్చారు. 'భారత్, పాకిస్తాన్ దేశాల్లో అనేక మంది ప్రాణాలను కాపాడానని అనుకుంటున్నా. అక్కడ విమానాలను కూల్చేశారు. నేను అలాగే వదిలేస్తే అణు యుద్ధం జరిగి ఉండేది. నేను వాణిజ్యం ద్వారా పని పూర్తి చేశా' అని చెప్పారు. కాగా ట్రంప్ వ్యాఖ్యలపై ఆయన ప్రతినిధి కరోలిన్ లీవిట్ వివరణ ఇచ్చారు. దౌత్యం ద్వారా ప్రాణాలను కాపాడడం ఉన్నతమైన కార్యమని ట్రంప్ భావిస్తున్నారని, ఒక దౌత్యవేత్తగా, విశ్వాసం కలిగిన వ్యక్తిగా ఆయన ఈ పనిని చాలా చిత్తశుద్ధితో చేస్తున్నారని ఆమె తెలిపారు.

## భారత్ స్నేహాన్ని అమెరికా కోల్పోవడం.. వ్యూహాత్మకతలో వైఫల్యం



రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా భారత్‌పై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల సంబంధాల్లో కొంత ఒడుదొడుకులు నెలకొన్నాయి. దీనిపై ఐక్యరాజ్యసమితి యూఎస్ మాజీ రాయబారి నిక్కీ హేలీ స్పందిస్తూ.. న్యూఢిల్లీతో వివాదాలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని వాషింగ్టన్‌ను హెచ్చరించారు. న్యూఢిల్లీతో స్నేహం కోల్పోతే.. అది అమెరికాకు వ్యూహాత్మక వైఫల్యమే అవుతుందని ఓ వార్తా పత్రికకు రాసిన ఆర్టికల్‌లో ఆమె వ్యాఖ్యానించారు. భారత్ అమెరికా సంబంధాలు విచ్ఛిన్న దశలో ఉన్నాయన్నారు. న్యూఢిల్లీని స్వేచ్ఛాయుత భాగస్వామిగా పరిగణించాలన్నారు. చైనా లాగా ప్రత్యర్థిగా చూడకూడదన్నారు. రష్యా నుంచి బీజింగ్ కూడా పెద్దఎత్తున చమురు కొనుగోలు చేస్తున్నప్పటికీ.. దానిపై ఆంక్షలు విధించకపోవడాన్ని ఆమె తప్పుబట్టారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో అమెరికా ఉంటే.. వెంటనే భారత్‌కు చేరువ కావాలని సూచించారు. లేదంటే అది యూఎస్‌కు వ్యూహాత్మక వైఫల్యమే అవుతుందన్నారు. ఈసందర్భంగా యూఎస్‌లో ఉత్పత్తి చేయలేని వస్త్రాలు, చవకైన ఫోన్లు, సౌర ఫలకాలు వంటి వాటిని చైనా తరహాలో చేయగల సామర్థ్యం భారత్‌కు మాత్రమే ఉందని నిక్కీ హేలీ పేర్కొన్నారు. రక్షణ రంగంలో ఇజ్రాయెల్ వంటి అమెరికా మిత్ర దేశాలతో న్యూఢిల్లీ తన సైనిక సంబంధాలు పెంచుకుంటుందన్నారు. మధ్య ప్రాచ్యంలో దానికి ఆదరణ పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో భారత్ ప్రాముఖ్యం మరింత పెరుగుతుందన్నారు. 2023లో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను అధిగమించిందన్నారు.

## గ్రామీణ ఎస్సి యువతకు వ్యాపార అవకాశాలు కల్పించాలి

- ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా లబ్ధి చేకుర్చాలి
- వడ్డీ లేకుండా 20 లక్షల వరకు రుణాలు ఇవ్వాలి
- వరంగల్‌లో ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలి
- వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

**వరంగల్,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**

గ్రామీణ యువత, ముఖ్యంగా అనుసూచిత జాతుల యువత వ్యాపార రంగంలో ముందుకు సాగేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య లోక్‌సభలో కోరారు.ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న వ్యాపారాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, అనుసూచిత జాతుల యువతకు అధిక సబ్సిడీలు కల్పించడం వల్ల వారు స్వయం ఉపాధిలో ముందడుగు వేయగలరని ఆమె పేర్కొన్నారు. వరంగల్‌లో ఇప్పటికే ఉన్న అనుసూచిత జాతి-అనుసూచిత గిరిజన కేంద్రం ద్వారా శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో భాగస్వామ్యం కల్పిస్తే యువత ఆర్థికంగా మరింత బలపడతారని అభిప్రాయపడ్డారు. కావ్య అడిగిన ప్రశ్నకు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రధాని ముద్రా పథకం ద్వారా వడ్డీ లేకుండా 20 లక్షల రూపాయల వరకు రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
అయితే, వరంగల్‌లో కొత్త ఆవిష్కరణలకు అవసరమైన ఇంక్యుబేషన్ కేంద్రం లేకపోవడం పట్ల ఎంపీ నిరాశ వ్యక్తం చేశారు. ఇలాంటి కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ, దీనికోసం తాను నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.



## మీరు నాకు నీతులు నేర్పుతారా?

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ మధ్య మాటల యుద్ధం నడిచింది. 30 రోజులపైగా జైల్లో ఉన్న మంత్రులను పదవుల నుంచి తొలగించే బిల్లును అమిత్ షా ప్రవేశపెట్టారు. రాజకీయాల్లో నీతి, విలువలను పునరుద్ధరించేందుకే ఈ బిల్లును తెచ్చినట్లు ఆయన చెప్పారు. దీనిపై విమర్శలు చేసిన వేణుగోపాల్.. అమిత్ షాను నేరుగా టార్గెట్ చేశారు. 2010లో సొహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో షా అరెస్టయిన ఘటనను ఉదహరించారు. 'గుజరాత్ హోంమంత్రిగా అమిత్ షా ఉన్నప్పుడు అరెస్టయ్యారు. అప్పుడు ఆయన నీతిని నిలబెట్టారా?' అని వేణుగోపాల్ విమర్శించారు. దీంతో చిర్రెత్తిన అమిత్ షా వెంటనే లేచి వేణుగోపాల్‌కు సమాధానమిచ్చారు. 'ఆ సమయంలో నన్ను ఫేక్ కేసులో ఇరికించే ప్రయత్నం చేశారు. అయినా సరే నేను రాజీనామా చేశాను. నిర్దోషిగా బయటకు వచ్చేంత వరకు ఒక్క రాజ్యాంగబద్ధ పదవిని కూడా చేపట్టకుండా ఉండిపోయాను. మీరొచ్చి నాకు నీతులు నేర్పుతారా?' అని మండిపడ్డారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక


# నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో 21685ఆల్ ఇండియా ర్యాంకు

**డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య**

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21,(తెలంగాణ ముచ్చట్లు)**



వైరాకు చెందిన మిట్టపల్లి నాగేశ్వరరావు (గోల్డ్ షాప్) అనురాధ దంపతుల కుమార్తె డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య మంగళవారం ప్రకటించిన ఆల్ ఇండియా నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో 21685 ర్యాంకు సాధించింది. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి కామినేని హాస్పిటల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో ఐశ్వర్య కు ఆల్ ఇండియా ర్యాంకు రావటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి సత్యంబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు వై బుచ్చి రామారావు చెరుకూరి శ్రీనివాసరావు గద్దె నీరజ మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత రంగా సత్యనారాయణ నంబూరు శ్రీనివాస రావు షేక్ లాల్ అహ్మద్ రంగా వాసవి మిట్టపల్లి మంజుల రాయల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి సంధ్య రాయపూడి వెంకటేష్‌రాయపూడి రజిని గజ్జల కృష్ణమూర్తి పెనుగొండ ఉపేందర్ రావు రాయపూడి నారాయణరావు ముళ్ళపాటి సీతారాములు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు నూకల అన్నపూర్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు.



# నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

**వనపర్తి, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం, నెల్విడి గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన
స్నేహ ఫ్రెష్ చికెన్ అడ్డాకుల హెడ్ బ్రాంచ్ హెచ్ ఆర్,వెహికల్ ఇంచార్జి నరేందర్ రెడ్డి, నిక్షితల వివాహ రిసెప్షన్‌కు పలువురు ముఖ్య అతిథులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి యోగానందరెడ్డి, హైదరాబాద్ ఎల్ బి నగర్ చింతలకుంట స్నేహ ఫ్రెష్ చికెన్ ప్లాంట్ ఇంచార్జి కంచిరావుపల్లి యుగంధర్ రెడ్డి, గచ్చిబౌలి స్నేహ ఫ్రెష్ చికెన్ ప్లాంట్ ఇంచార్జి కంచిరావుపల్లి వేణుగోపాల్ గౌడ్, ఫతేనగర్ స్నేహ ఫ్రెష్ చికెన్ ప్లాంట్ ఇంచార్జి కారెడ్డి రఘునాథ్ రెడ్డి, రిపోర్టింగ్ ఇంచార్జి సాయి చరణ్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# యూరియా రైతులకి అందుబాటులో ఉంచాలి

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**



పంట పండించే ప్రతి రైతుకి యూరియా మరియు, కాంప్లెక్స్, 20 20 డి ఏ పి, మందు కట్లు అందుబాటులో ఉంచాలని చింతకాని మండల రైతు సంఘం అధ్యక్షులు దొబ్బల వెంగళరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే కేంద్ర ప్రభుత్వం మీద, కేంద్ర ప్రభుత్వం అని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం మీద ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకోవడమే సరిపోతుందని రైతులకు అందుబాటులో యూరియా సమకూర్చకపోవడం బాధాకరమన్నారు గతంలో ప్రతి ఫెర్టిలైజర్ షాప్ ఎదుట, సొసైటీ కార్యాలయాలు ఎదుట చెప్పులు క్యూలో పెట్టి నిలబడి తోపులాటలో రైతులు చనిపోయిన సందర్భం ఉన్నాయని మరల అలాంటి పరిస్థితి నెలకొందని అలాంటి పరిస్థితులు నెలకొనక ముందే రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కార్యదర్శులు దొబ్బలి వెంగళరావు, పందిమల వెంకట నరసయ్య, వ్యవసాయ కార్మిక జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి పాల్గొన్నారు

# యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చొరవ చూపాలి

- **రైతాంగానికి యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలి - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా చూడాలని, యూరియా నిల్వలు కావాల్సిన మేర అందుబాటులో ఉంచి రైతులకు సకాలంలో అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక రైతు బిడ్డగా ఖమ్మం ప్రజల దీవెనలతో తనను రెండు సార్లు పార్లమెంట్‌కు పంపించినప్పుడు పార్లమెంట్‌లో రైతుల సమస్యల కోసం పోరాటం చేశానని అన్నారు. నాడు పార్లమెంట్ సాక్షిగా యూరియా లభ్యత విషయమై పలు లిఖిత పూర్వక ప్రశ్నలు సంధించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా సరైన సమయంలో పంపించాలని లేఖలు రాయడం తో పాటు, లోక్ సభలో మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఎరువుల సరఫరా కోసం రైల్వే వ్యాగన్లు అదనంగా అందుబాటులో కావాలని నాటి రైల్వేమంత్రిని కూడా కలవడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటంతో పాటు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయాన్ని కూడా నామ గుర్తు చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాని ఎరువుల కొరత ఇవాళ వచ్చిందని ఆయన అన్నారు. అప్పుడు కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు తీసుకున్నందువల్ల ఎటువంటి ఇబ్బంది రాలేదని తెలిపారు. ఇప్పుడు మాత్రం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఎరువుల కోసం రైతులు పెద్ద క్యూలైన్లు కడుతున్నారని, యూరియా కోసం దుకాణాల ముందు పడిగాపులు పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని నామ ఆవేదన వ్యక్తం చేశారు. యూరియాను రైతులకు ఎక్కువ ధరలకు అమ్మకుండా, అవసరమైన మేరకు వారికీ తక్షణం అందించాలన్నారు. కొంతమంది వ్యాపారులు యూరియాతో పాటు ఇతర ఎరువులు, పురుగుమందులు కూడా కొనాలని రైతులపై ఒత్తిడి తేవడాన్ని అరికట్టాలని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యవసాయ అధికారులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని సూచించారు. ఎక్కువ ధరలకు అమ్ముతూ రైతులను ఇబ్బంది పెట్టే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నామ డిమాండ్ చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎరువుల కోసం అల్లాడే పరిస్థితిని అరికట్టకపోతే పంటల దిగుబడి తగ్గి మార్కెట్‌లో ధరలు పెరిగి సామాన్య ప్రజలు కూడా కష్టాల్లో పడతారని నామ స్పష్టం చేశారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ

- **పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**
- **ఘనంగా నిర్వహించిన ఖిల్లా ఘనపుర్ బోనాలు**
- **గ్రామదేవతల పండగలు ఐక్యతకు ప్రతీక అని వ్యాఖ్య**

**వనపర్తి,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**



గత ఆరు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నిర్వహించిన బోనాల పండుగలో ఆయన పాల్గొన్నారు.మొదటగా వడ్డగేరి పోచమ్మ అమ్మవారి ఆలయానికి మహిళలతో కలిసి బోనం కుండలు మోసుకుంటూ వెళ్లి నైవేద్యం సమర్పించారు. అనంతరం పోచమ్మ గుట్ట ఆలయంలో గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. పోతురాజులు, జోగినిలతో కూడిన ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.తరువాత హరిజనవాడలోని పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించి కొబ్బరికాయలతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామదేవతల పండగలు ప్రజల్లో ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఖిల్లా ఘణపురం మండలం తో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంజాయి రమేష్, మాజీ ఎంపీపీ క్యామా వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శరవంద, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆగారం ప్రకాష్, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, కాగితాల మధు, మ్యాథరి రాములు, శేఖర్, పోలిశెట్టి శ్రీనివాసులు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా చందుకి సన్మానం

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 21 (తెలంగాణ ముచ్చట్లు)**



వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా శాతరాజు పల్లి చందు కి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ ఆధ్వర్యంలో ఘన ఘన సన్మానం. తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ శాతరాజు పల్లి చందు ని ఖమ్మం నగరంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బృందం వారు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఫోటోగ్రఫీలో రాణిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని కితాబిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ. జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ. ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ట్రెజరర్ కొలిచలం చిరంజీవి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దరిపెల్లి కిరణ్. గౌరవాధ్యక్షులు నాంపల్లి పాపారావు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ సమన్వయ కర్త కొత్తపల్లి సర్వయ్య ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్ సంయుక్త కార్యదర్శి గుమ్మడెల్లి సైదారావు పాల్గొన్నార

# చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ల చేత మోసపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

- **బీఎస్పీ నేత బసిరెడ్డి సంతోష్ రెడ్డి**

**దేవరకద్ర,ఆగస్టు21(తెలంగాణ ముచ్చట్లు):**



దేవరకద్ర నియోజకవర్గంలో చెక్ డ్యామ్ నిర్మాణం కారణంగా రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని, వారికి పరిహారం చెల్లించక తప్పదని బీఎస్పీ కాంటెస్ట్ ఎమ్మెల్యే బసిరెడ్డి సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్లు మాట మార్చి మోసం చేశారని, వాస్తవాలు తెలుసుకోకుండా కాగితాలపై గీతలు వేసి పనులు పూర్తి చేసినట్లు చూపించడం సరైనది కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు.రెండు గ్రామాల సమస్యను అధికారాలు పట్టించుకోవడం లేదని ప్రశ్నించిన ఆయన – “రాచల గ్రామ ప్రజలు భూములు కోల్పోతూ నష్టపోతున్నామంటూ ఎన్నిసార్లు దరఖాస్తులు చేసినా అధికారులు ఏ చర్య తీసుకోలేదు. చెక్ డ్యామ్ నిర్మాణం పూర్తయ్యాకే సమస్య గుర్తొస్తుందా?” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే రాచల గ్రామ సమస్యను పరిశీలించి, రైతులను మోసం చేసిన కాంట్రాక్టర్ల నుండి రికవరీ చేయాలని, పలు ఏళ్లుగా వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్న రైతులను ఆదుకోవాలని, భూమిని కోల్పోయిన కుటుంబాలకు ప్రత్యామ్నాయంగా భూములను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాచల గ్రామస్తులు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు గుద్దేటి గంగాధర్, మండల అధ్యక్షుడు ప్రసాద్, యువయూత్ ప్రెసిడెంట్ దేవదాస్, చేగుంట శ్రీనివాసులు, గోపి అనిల్, గోపి ఆంజనేయులు, నర్సాగళ్ళ చెన్నకేశవులు, కర్కోటి రమేష్, గోపి సాయి కుమార్, గోపి తేజ, నర్సాగళ్ళ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ.!

**సత్తుపల్లి, ఆగస్టు 21(తెలంగాణ ముచ్చట్లు):**




సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలో పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే దంపతులు ధన్యవాదాలు తెలిపారు. వర్షాకాలంలో తడుస్తూ పని చేస్తున్న కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం మున్సిపల్ కార్యాలయం ద్వారా రైన్ కోట్లు అందజేయాలని సూచించడంతో పంపిణీ జరిగిందని తెలిపారు.

కార్మికుల జీతాల పెంపు విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయిస్తామని ఎమ్మెల్యే రాగమయి పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎస్సై ప్రదీప్, పట్టణ మాజీ ఉపాధ్యక్షురాలు తోట సుజలారాణి, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, మున్సిపల్ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువ నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in